# ఉపకారమా! అపకారమా!

పాలడుగు వేంకటేశ్వరరావు




ఒక పేరు పొందిన కంపెనీకి సంబంధించిన ఆ వూళ్ళోని ఆ ఆఫీసు బయట చెట్టు క్రింద కోలాహలంగా వుంది.

ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థులు రకరకాల అవస్థల్లో వున్నారు అటూ ఇటూ అనవసరంగానే తిరుగుతూ దిగాలూ, భయం, ఆదుర్దా, టెన్షన్‌లలో మునిగి వున్నారు గుమ్మం దగ్గర ప్యూను పిలవగానే ఒక్కొక్కళ్ళే లోపలికి వెళ్తూ వున్నారు. చమటలు పట్టిన మొహాలతో బయట పడ్తూ వున్నారు. ఆ ప్రక్కనే వున్న క్యాంటీనుకి బాగా గిరాకీ తగిలింది.

'ఏరా ? ఎలా చేశావ్ ?'

'నా బొందలా చేసాను ?'

'ఆ మాత్రం దానికి ఆ బొందని ఇందాకా లక్కుని రావటందేనికి ?'

'కర్మ'

'ఇంతకీ ఏమిటడిగాడూ ?'

'అన్నీ అయోమయం ప్రశ్నలే ఇంకా జ్ఞాపకముండి చచ్చయ్యా?'

'నువ్వు ఏం చెప్పావూ ?'

'ఏదో చెప్పాను'

'నా మొహంలా వుంది.'

'నీ మొహానికేం ?'

'వున్నవి చాలక, నీ సర్టిఫికెట్లు కటా?'

'సర్లే. గుడ్‌లక్. ధైర్యంగా వుండు. సాహసే లక్ష్మి.'

'థాంక్యూ.'

'ప్రాణం కడగట్టుతూ వుంది. టీ కొట్టి వస్తాను లిస్టు పెడతారట చూసే దాకా ప్రాణం నిలవదు గదా.'

'అలాగే.'

* * *

సుబ్బారావు ఎదురుగుండా కూర్చొని వున్న బట్టతలాయనకి నమస్కారం చేసి, కవరు అందించాడు. ఆయన సౌజ్ఞ చేయగా ఎదురుగుండా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

'ఒరేయి సూరిగా !

నేనురా. రామిగాణ్ణి. జ్ఞాపకం వచ్చానా? మనిద్దరం స్కూలు ఫైనల్‌లో క్లాసుమేట్సుమేగాక ప్రాణ మిత్రులమి. బాగా వున్న వాడ్ని గనక మా బాబు పెంచిన వ్యాపారాన్ని వశం చేసుకుని అలాగ లాగ లాక్కొస్తూ దర్జాగా వున్న వూళ్ళోనే కాలక్షేపం చేస్తున్న వాడ్ని. సెంటర్లో వున్న రామారావు అండ్ సన్స్ అని వున్న పెద్ద బట్టలషాపు నాదే. రెండు మేడల్లో ఒకటి బ్యాంకుకి అద్దెకివ్వగా నెలకి రెండు వేలు వస్తాయి. నేను బాగా వున్నాను. ఎప్పుడైనా ఇటు వస్తే తప్పకుండా రా. ఇలా అలా పరీక్షలు ప్యాసవుతూ పాకుతూ పైపైకి వెళ్ళిన నువ్వు ఆఫీసరుగా ఫలానా పెద్ద కంపెనీలో ఫలానా వూళ్ళో ఏడుస్తూ వున్నా

వని పేపర్లో చదివి ఎంతో సంతోషించాను. చాలా బాగానే జీవిస్తున్నానని అనుకుని ఆనందించాను కూడా. నీకేంరా? జీనియస్సువి ఎంత లోతుగా పాతి పెట్టినా ఇట్టే పైకి వచ్చేస్తావు.

పోతే – ఈ వుత్తరం తెచ్చిన సుబ్బారావు, బుద్ధిమంతుడు. తెలివిగలవాడు. అతని తండ్రి షావుకారు పున్నిగాడు. వాడు ఈ వూళ్ళోనే బోల్డు డబ్బు తెచ్చిపెట్టే వ్యాపారాల్లో బాగానే ఏడుస్తున్నాడ్లే. నీకు జ్ఞాపకం వుండే వుంటుంది. పున్నిగాడూ మన ఫ్రెండే. అయితే ఈ బాబూ కొడుకుల మధ్య గొడవ వొచ్చి, సుబ్బారావనే ఈ కుర్రాడు బి.ఏ. పట్టా పుచ్చుకుని, ఇల్లు విడిచి, వుద్యోగాన్వేషణలో పడ్డాడు. తన కాళ్ళ మీద తాను నిలబడి, ఆత్మగౌరవాన్ని నిల్పుకోవాలని కుర్రాడి తాపత్రయం. అందువలననునిద్దరమూ ఫ్రెండ్సు మని ఎవరో చెప్పగా విని వుత్తరం రాసిమ్మని అతను నన్ను పట్టుకోగా, నేను వుత్తరం రాసి ఇస్తున్నాను. నీ ఇష్టం వస్తేనన్ని ప్రశ్నలు వేసుకో కాని వుద్యోగం మాత్రం ఇవ్వాలి. ఇది నా ప్రిస్టేజీతో ముడిపడి వుంది. ఆ పున్నిగాడికీ నాకూనూ ఇప్పుడు గొడవలు వచ్చి, పడి చావటం లేదులే. ఇద్దరమూ ఘోరంగా దెబ్బలాడుకుంటూ వున్నాము. నేను ఈ సుబ్బారావుకి వుద్యోగం ఇప్పించితే, ఆ పున్నిగాడి తల గొట్టినట్లవుతుంది. వాడి గర్వం అణిగి పోతుంది. అందువలన నేను అడిగింది చేసి పెట్టి నాకు ఆనందం కలగజేస్తావని గట్టిగా నమ్ముతూ ఇక వుంటా. వీలయితే పిల్లడనుకి వుత్తరం వ్రాయి– నీ రామారావు'

అతనందించిన ఆ వుత్తరం చదువుకుని నవ్వుకున్నాడు సూర్యనారాయణ అన్న బట్టతల ఆఫీసరు గారు. అతని మెదడులో బాల్యస్మృతులు వెలరేగి తియ్యని అనుభూతిని అందించాయి. ఆ వుత్తరాన్ని జేబులో పెట్టుకుని, ఫైలు అందుకుని, పెన్ హోల్డర్‌లోని అందమయిన పార్కర్ పెన్నుని అందుకున్నాడు. కాగితం మీద రాయబోగా అది రాయలేదు. దాన్ని హోల్డర్‌లో పెట్టి ఇంకో పెన్ను అందుకున్నాడు. మొదటి దాని రంగు గ్రీన్. రెండవ దాని రంగు రెడ్. సుబ్బారావుని సౌమ్యంగా ప్రశ్నలు అడుగుతూ, నోట్ చేసుకున్నాడు సూర్యనారాయణ గారు.

అన్ని ప్రశ్నలకూ సమాధానాలు ధీమాగా చెప్పాడు సుబ్బారావు.

'ఇక వెళ్ళిరా బాబూ' అని సూర్యనారాయణ గారు అనగా – నమస్కారం చేసి సుబ్బారావు బయట పడ్డాడు. గంట కొట్టి అటెండరుని పిల్చారు సూర్యనారాయణ గారు.

'ఆ గ్రీన్ పెన్ శుభ్రం చేసి ఇంకుపొయ్యి. రాయడం లేదు.' అని కాగితాల్లో మునిగి పోయారు. రెండు నిముషాలయినా వాడు అక్కడే నిలబడి వున్నాడు. తలెత్తి చూసి 'ఏమిటయ్యా?' అన్నారాయన.

'పెన్నా బాబూ?'

'అవును శుభ్రం చేసి ఇంకు పొయ్యి.'

'పెన్ను ఏది బాబూ?'

అప్పుడు ఆయన దృష్టి పెన్ను స్టాండు మీద పడి, ఆయన మోహం వివర్ణమయింది.

'సర్లే. తర్వాత కుర్రాడ్ని పంపించు.' అన్నారు తలవంచుకుని.

ఇంటర్వ్యూలయ్యే సరికి సాయంత్రం అయింది. అపాయింటెడ్ బోర్డు కట్టారు. అందులో సుబ్బారావు పేరు లేదు. మొహం వివర్ణమవగా సూర్యనారాయణ గారి దగ్గరకొచ్చి నిలబడ్డాడు.

'ఏమిటి బాబూ?'

'నా పేరు లేదు'

సూర్యనారాయణ గారు నవ్వారు.

'నన్ను క్షమించండి.'

'ఎందుకయ్యా?'

'ప్రొద్దున్న మీ టేబులు మీది పెన్ను దొంగతనం చేశాను. ఆ బుద్ధి నాకు మా తల్లిదండ్రుల నుంచి వచ్చింది. ఈ పెన్నుని ఇక్కడ పెడుతున్నాను. నన్ను క్షమించి నాకు వుద్యోగం ఇవ్వండి'

## నా చెట్టు

ఒకటో తేదీన నా చెట్టు
ఒరిగి పోతుంది ఫల భారంతో–
అప్పుడు
అప్పుల వాడొకటి
అంగడి వాడొకటి
పాలమ్మి, డాక్టరూ
పని మనిషీ, థియేటరూ
తలో రాయి విసురుతారు—
నిలబడుతుంది నా చెట్టు
నిటారుగా, తేలిగ్గా
నిరీక్షిస్తూ మరో ఫస్టు—

— నాగభైరవ

'నువ్వు వెంటనే గుడివాడ వెళ్ళిపోతావా? రామారావుని కలుస్తావా?'

సుబ్బారావు తల పైకీ క్రిందకీ వూపాడు.

'రామారావుకి వుత్తరం రాసిస్తాను. అది తీసుకుని వెళ్ళి అతనికివ్వు. చాలా కాన్ఫిడెన్షియల్ సుమా'

'అలాగేనండి. మరి నా సంగతి'

'చెప్తానుగా, కంగారు పడవద్దు.'

సుబ్బారావు వచ్చేసాడు.

* * *

వారం రోజుల తర్వాత సూర్యనారాయణకి ఒక వుత్తరం వచ్చింది.

"ఏమయ్యా! సూర్నాణా! భలేవాడివయ్యా. ఆ రోజుల్లో నువ్వూ ఆ రామిగాడూ కలిసి నన్ను తెగ ఏడిపించేవాళ్ళు. ఇప్పటికీ వదిలి పెట్టకుండా – నువ్వు ఆ రామిగాడితో కలిసి మా సుబ్బిగాడ్ని ఆటలు పట్టిస్తున్నావా? ఆ రామిగాడికి మంచి శాస్తే జరిగిందిలే. ఇప్పుడు తలెత్తుకు తిరగలేకుండా వున్నాడు. నా నుంచి నా కొడుకుని విడదీసి నాకు పోటీగా నిలబెట్టటానికే గాక మా సుబ్బిగాడికి తన కూతురుగున్న బంభాక్షి నిచ్చి పెళ్ళిచేసి నా ఆస్తంతా లాగేసుకోవాలని ప్రయత్నించాడు ఆ రామిగాడు. ఇవటాన్కి బట్టతలే అయింది గాని రామిగాడి బుర్రలో ఎన్ని దుర్మార్గపు టాలోచనలో!

మా సుబ్బారావు గాడికి తెలివి తేటలున్నయ్యి గాని బుద్ధిమంచిది గాదూ. అన్నీ దొంగ లక్షణాలూ అని నువ్వు రాసిన విషయాన్ని నేను వప్పుకుంటున్నానయ్యా. ఆ బుద్ధులు మాన్పించి, వాడ్ని దారికి తేవటాన్కి కట్టుదిట్టాలు చేసినందుకే వాడు నాకు ఎదురు తిరిగి ఆ రామిగాడ్నాశ్రయించి ఇల్లు వదలి పోయాడు.

పోతే – నువ్వు రామిగాడికి రాసి ఇచ్చిన ఆ వుత్తరాన్ని మా వాడు చించి చదివాడు (అక్షరాల నువ్వు రాసినట్లుగానే జరిగింది) అది చదివి – అగ్గి మీద గుగ్గిలం లాగా అయి, రామిగాడితో ఘోరంగా పోట్లాట పెట్టుకుని, వాడ్ని తిట్టి ఆ వుత్తరం వాడి మొహాన్న కొట్టినంత పనిచేసి, తిరిగి నా వద్దకు కాళ్ళబేరానికి వచ్చాడు మా సుబ్బారావుగాడు. అయినా బుద్ధిగా పడివుండాలి గాని మా వెధవకు ఉద్యోగాలెందుకు? నీవు వ్రాసినట్టుగా ఆ వుద్యోగం ఒక పేదవాడికి, బాగా అవసరం

## కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ ఇంకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కారు నిస్సు పేరు, చిరునామా ఉండాలి

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేనాటికి మా బాధ్యతలేదు

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నిగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనవివారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు - బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

- సం॥

## ఉపకారమా? అపకారమా?

నేన్ను వాడికి ఇస్తానే, సబబుగా వుంటుందని నేనూ అభిప్రాయపడుతూ వున్నాను

ఇంతకీ నేనునేదేమిటీ అంటే—

మా సుబ్బారావుగాడికి వుద్యోగం ఇవ్వకుండా, వాడు మరల నా కాళ్ల దగ్గరికి వచ్చి పడేట్టు చేసి, ఆ రామగాడ్ని చెప్పుతో కొట్టినంత పని చేసి, మా ఇంటిదాని యొక్క కొండంత దిగులుని పోగొట్టి, నా ప్రిస్టేజిని నిలబెట్టి నాకు కొండంత వుపకారం చేసావు. అందువలన నీకు థాంక్సు. ఎప్పుడయినా ఈ వయిపుకి వస్తే నువ్వు తప్పకుండా మా కూల్ డ్రింక్ షాపూ, కాఫీ హోటలూ, సినిమాహాలూ చూసి, కూల్‌డ్రింక్సు తాగి, కాఫీ ఫలహారాలు సేవించి, మా లాడ్జిలో దిగి ఒక సినిమా కూడా చూసి నన్నానందింపజేయవల్సిందిగా కోరుతున్నాను

నీవు నాకు చేసిన ఈ వుపకారాన్ని నేనూ, మా ఇంటిదీ జీవితాంతం మరువలేమని మరొకసారి తెలుపుకుంటూ వుండిపోతున్నాను. చిత్తగించవలెను.

ఇట్లు విధేయుడు, నీ తుడు,
పండుటాకుల పున్నారావు!"

ఆ వుత్తరం పక్కన పెట్టి, దాంతో పాటు వచ్చిన మరో వుత్తరాన్ని అందుకున్నాడు సూర్యనారాయణగారు.

"ఏమయ్యా సూర్యనారాయణా!

ఒరేయ్ అని క్రితంసారి ఉత్తరంలో రాసానని కోపం వచ్చిందా? ఆ కోపం మనసులో పెట్టుకొని నీవు నాకు ఇంతగా అపకారం చేస్తావనుకోలేదురా నువ్వు చేసిన ఈ ఘోరం కలకాలం నా గుండెల్ని తొలిచేస్తూనే వుంటుందిరా

అయిపోయింది

అంతా అయిపోయింది

నా ప్రిస్టేజీ పోయింది నా తెలివితేటలన్నీ బూడిదలో పోసిన పన్నీరులాగ అయ్యాయి ఆ వెధవ, సుబ్బారావు వచ్చి నన్ను నానా బూతులూ తిట్టి పోయాడు నాతో తెగతెంపులు చేసుకుని వాడు మరల తన బాబు చంకలో దూరాడు. నాస్నాను మట్టిగొట్టుకు పోయింది చి॥ సౌ॥ అనంత సామ్రాజ్యలక్ష్మి మరియు బంభాక్షి అనబడే నా కుమార్తె ఆ సుబ్బారావుగాడిమీద బెంగతో మంచంఎక్కింది. నిద్రాహారాలు మానేసింది

ఇక నా పని అయిపోయిందిరా

నా వాళ్ళు అనుకున్న నీవంటి వాళ్ళే నాకు తీరని అపకారం చేసారు. ఎప్పుడయినా ఇటు నైపు వస్తే ముందు రాసిన ఉత్తరంలో నేను రమ్మని రాసానని నిజంగానే వచ్చేవు రావద్దు. ఎందుకంటే కోపంవస్తే నేను మనిషిని గాను. అప్పుడు నేను ఏం చేస్తానో నాకే తెలియదు కలకాలం జ్ఞాపకం పెట్టుకోదగిన అపకారం నాకు నీ వలన జరిగినందువలన నీమీద నాకు కలిగిన ఈ కోపంఇప్పటికీ చల్లారదు కేవలం వుద్యోగాన్నీ, అంతస్తున్నీ నమ్ముకుని స్నేహానికి ఇంత ద్రోహం చేసిన నువ్వు మనిషివి కాదురా. అయినా నీతో ఇన్ని మాటలు అనవసరం వుంటా — రామారావు."

సూర్యనారాయణకి నవ్వు వచ్చింది.

ఇంతకీ ఈ వ్యవహారంలో తన వలన జరిగింది ఉపకారమా? లేక అపకారమా? ఏ కారమయినా మంట లెత్తించేటట్లుగా వుంది అందువల్ల ఆ ఇద్దరు మిత్రులకీ నమస్కారం పెట్టి వూరుకోవటమే మంచిది.

—అనుకుని ఆ వుత్తరాన్ని చించేసి, ఎదురుగా పేరుకుపవున్న ఫైళ్ళమీద దాడికి వుపక్రమించాడు సూర్యనారాయణగారు.

## మూత్రపిండాల మార్పిడి

ఇటీవల పశ్చిమ జర్మనీ డాక్టర్లు విజయవంతంగా ఒక యువకునిలో మూత్ర పిండాలను, క్లోమాన్ని మార్చగలిగారు. చక్కెర వ్యాధితో బాధపడుతున్న ఈ యువకుని వయస్సు 28 సంవత్సరాలు. ఈ జంట చికిత్సలు ప్రప్రథమంగా విజయవంత మయినాయి. మార్చిన మూత్ర పిండాలు, క్లోమము అతని శరీరంలో అమరి చక్కగా పని చేస్తుండటంతో, అతనికి ఇక ఇన్సులిన్‌తో గానీ, డయాలిసిస్‌తోగాని పనిలేదు. ఈ డాక్టర్ల బృందానికి నాయకత్వం వహించిన ప్రొఫెసర్ పిర్లర్‌లాండ్ ఇదివరలో ఇటువంటి మార్పిడి శస్త్ర చికిత్సలు జరిపారు. కానీ ఆ రోగి శరీరం నూతన అవయవాలను దాదాపుగా తిరస్కరించింది. అయితే యీసారి ఎటువంటి ఇతర దుష్ఫలితాలు కూడా ఏర్పడవని డాక్టరులు భావిస్తున్నారు. ఈ శస్త్ర చికిత్స వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోయి చక్కెర వ్యాధిగ్రస్తులకుఒక వరం కాగలదని భావిస్తున్నారు.